ప్రజాశక్తి

సోమవారం 28 జులై 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మంత్రి స్వామికి అర్జీ ఇస్తున్న రైతుసంఘం ప్రతినిధులు

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి, ఎంపీకి రైతుసంఘం ప్రతినిధుల బృందం వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ప్రతినిధులు రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామికి ఆదివారం నాడు ఆయన క్యాంపు కార్యాలయంలో, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. వర్జీనియా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని వివరించారు. వర్షాభావం, పంట దిగుబడి తక్కువగా రావడం వల్ల ఈ సంవత్సరం అధికంగా లోగ్రేడ్ పొగాకు ఉత్పత్తి అయ్యిందని, అయితే కొనుగోలుకు సరైన ధరలు లభించడం లేదని వివరించారు. రూ.20 వేల కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తే రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి బ్యారన్‌కు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. లోగ్రేడ్ పొగాకు కొనుగోలుకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు.

మంత్రి స్వామి స్పందిస్తూ అదనపు పొగాకు పంటపై పెనాల్టీలు వసూలు చేయొద్దని బోర్డు అధికారులకు సూచించామన్నారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోళ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ▶ 2లో

ఏ పంట వేయాలో..?

- జిల్లాలో నల్లబర్లీ పొగాకు సాగుపై నిషేధం
- వాణిజ్య పంటల సాగుపై రైతుల మల్లగుల్లాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గత వ్యవసాయ సీజన్‌లో నల్ల బర్లీ పొగాకుకు ధర బాగా ఉండటంతో ఈ ఏడాది రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. సాగు ఖర్చులు పెరిగినా ఎంతో కొంత మిగులుతుందన్న ఆశతో అత్యధికులు నల్లబర్లీ సాగు చేశారు. కానీ కంపెనీల వారు కొనేందుకు ముందుకు రాని క్రమంలో ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవసాయ సీజన్‌లో జిల్లాలో నల్లబర్లీ పొగాకు సాగును నిషేధిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. గతంలోనే పత్తి, మిరప, శనగ సాగు చేసి నష్టాలపాలైన రైతులు ఈ వ్యవసాయ సీజన్‌లో ఏ పంట సాగు చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నారు.

పెట్టుబడి ఖర్చులు పోనూ కొంచెం ఆదాయం వచ్చే వాణిజ్యపంటల సాగు చేసే విషయంపై రైతుల మల్లగుల్లాలు పడుతున్నారు. గడిచిన ఏడాది జిల్లాలో 66,814 ఎకరాల్లో నల్లబర్లీ సాగు చేశారు. ఈ ఏడాది పొగాకు సాగు నిలిపివేసిన నేపథ్యంలో ఈ విస్తీర్ణంలో ఏ పంట సాగు చేయాలనే విషయమై వ్యవసాయశాఖ నుంచి రైతులకు స్పష్టత లేదు. మొక్కజొన్న ఇతర తృణధాన్యాల సాగు చేద్దామన్నా తగిన ఆదాయం వచ్చే పరిస్థితి లేదన్నది రైతుల మాటగా ఉంది.

ఈ ఏడాది రైతులు సాగు చేసిన ఏ పంటకు కూడా తగిన మద్దతు ధర లభించిన పరిస్థితి లేదు. ఇందుకు గల కారణాలను పరిశీలించి రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలి. మార్కెట్‌లో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఎలాంటి పంటలు సాగు చేయాలనే విషయమై దిశానిర్దేశం చేయాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపించడం లేదు. దీంతో వ్యవసాయాన్నే నమ్ముకొని ఉన్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఒకప్పుడు రైతుల పాలిట తెల్ల బంగారంగా పిలువబడిన పత్తి పంట చీడపీడలను తట్టుకోలేని కారణంగా భారీనష్టాలు వచ్చి పత్తి సాగును రైతులు మానేశారు. మిరప సాగు కూడా రైతులు అత్యధిక వ్యయం భరించి సాగు చేస్తూ వచ్చారు. కానీ ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లను మిరప పంట తట్టుకోలేకపోతోంది. దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో మిర్చి సాగు చేసిన రైతులు నష్టాల పాలయ్యారు. ప్రకృతి అనుకూలించక.. పంటలకు వైరస్ జబ్బులు, తెగుళ్ళ ఎక్కువయ్యాయి. పురుగుమందులు పనిచేయడం లేదు. పంటలను కాపాడుకునేందుకు ఖరీదైన పురుగుమందులు వేయడం రైతులకు తప్పడం లేదు. మందుల కంపెనీల కోసం, కార్పొరేట్ కంపెనీల కోసం, దళారీల లాభాల కోసం రైతులు వ్యవసాయం చేస్తున్నట్లుగా అయింది. ఇంత కష్టాలు పడినా చేతికి వచ్చిన పంటకు కూడా తగిన మద్దతు ధర లభిస్తున్న పరిస్థితి లేదు. చివరికి సాగు చేసిన పంటలను కొనే వారు లేక రైతులు ▶ 2లో

ప్రజాసమస్యలను గాలికొదిలేశారు..

- ప్రభుత్వ భూములను బడా కంపెనీలకు దోచిపెట్టే పనిలో కూటమి ప్రభుత్వం
- విద్యుత్ స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ఆగస్టు 5న ధర్నా..
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రాభివృద్ధిని, ప్రజాసమస్యలను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని, బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ భూములెలా కారుచౌకగా కట్టబెట్టాలి.. వారు దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులివ్వాలనే ధ్యాస తప్ప మరో పనిలేకుండా పోయింది' అని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి విమర్శించారు.

ఆదివారం నాడు బాపట్లలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ జిల్లా సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.కష్ణమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఇదే తరహాలో ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ వద్ద భూములను బడా వ్యాపారులు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. ఈపురుపాలెం స్ట్రెయిట్‌కట్ సముద్రంలో కలిసే సీమౌత్‌ను పూడ్చేసి మత్స్యకారుల పడవల రాకపోకలు స్తంభింపజేసిన నేపథ్యంలో బాపట్ల కలెక్టర్ పొంతన లేకుండా మాట్లాడుతూ సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సీమౌత్ వద్ద మత్స్యకారుల సమస్యలను వదిలేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రాజకీయ నేతలకు వంత పలుకుతూ మత్స్యకారుల సమస్యను జిల్లా కలెక్టర్ తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ ఆయన మాట్లాడిన మాటలకు, సీమౌత్ సమస్యకు పొంతన లేదన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వచ్చే నెల 5న విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో నల్లబర్లీ పొగాకు కొనుగోలులో పేద రైతు, కౌలురైతులకు ప్రాధాన్యత ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలోని కరేడు గ్రామంలో బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఏడాది కూటమి ప్రభుత్వ పనితీరును పరిశీలిస్తే మంత్రుల దగ్గర నుంచి ఎమ్మెల్యేల వరకు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని, ప్రజలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని దుయ్యబట్టారు. ప్రభుత్వంలోని ప్రతి స్థాయిలో అవినీతి అడుగడుగునా రాజ్యమేలుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక చర్యలు, పెరిగిన ధరలు, విద్యుత్ ఛార్జీల మోత, స్మార్ట్‌మీటర్ల ప్రమాదం వంటి సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని పేర్కొన్నారు 'సిఆర్‌డిఎ-రాజధాని' ప్రాంత పరిధిలో జరుగుతున్న హడావుడి అంతా బడా కార్పొరేట్ కంపెనీల అభివద్ధికే తప్ప, ఈ ప్రాంత ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా వదిలేసిందని దుయ్యబట్టారు. గోతులమయంగా మారిన రోడ్లను మరమ్మతులు చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. మెట్రో ప్రాజెక్టుకు వంద శాతం నిధులు కేంద్రమే భరించేట్లు ప్రధాని మోడీపై సిఎం చంద్రబాబు ఒత్తిడి తీసుకురావాలన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తామంటున్న అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ అప్పే గతి అయ్యిందని దుయ్యబట్టారు. ఇసుక, బూడిద, గ్రావెల్ ఇలా దేనినీ వదిలిపెట్టకుండా గత వైసిపి ప్రభుత్వంలో ▶ 2లో

'సుపరిపాలన' కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

'తల్లికి వందనం' డబ్బులు వచ్చాయా..?

'సుపరిపాలన' కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగిన మంత్రి గొట్టిపాటి 8లో ▲

వేదికపై మాట్లాడుతున్న వైసిపి నేతలు

చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'లో వైసిపి నేతలు 5లో ▲

ఏ పంట వేయాలో.?

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కట్ల పాలవుతున్నారు.

పడిపోతున్న పంటల ధరలు

పంటల సాగు కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెడుతున్న రైతులు పంట చేతికి వచ్చిన వెంటనే అమ్మకాలు జరపాల్సి వస్తుంది. కానీ పంట చేతికి వచ్చిన సమయంలో పంటలకు ధర ఉండడం లేదు. దీంతో రైతులు నష్టాలకే అమ్మకాలు జరపాల్సి వస్తుంది. మిర్చి, పొగాకు, శనగలు, ధాన్యం, మొదలగు అన్ని పంటల ధరలు గణనీయంగా తగ్గిపోయాయి. ఎకరానికి రూ.లక్ష, రూ. రెండు లక్షలకు పైగా పెట్టుబడులు పెట్టి, రూ.50 వేలు కూడా వెనక్కి వస్తుందో రాదోననే ఆందోళనలో రైతులున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంటోంది. ప్రకృతి కూడా అనుకూలించని కారణంగా ఈ ఏడాది రైతులు నష్టపోవడంతో పాటు పంట ఉత్పత్తులు బాగా తగ్గిపోయాయి.

ప్రధానంగా ధాన్యంతో పాటు, వాణిజ్య పంటలు, తృణధాన్యాల దిగుబడులు జిల్లాలో తగ్గిపోనున్నాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంటతో పాటు వేరుశనగ, మొక్కజొన్న, మిరప తదితర పైర్లను రైతులు తుపానుతో నష్టపోయారు. గడిచిన సీజన్‌లో వరి పంటతో పాటు, పొగాకు, పెసలు, మినుములు, శనగలను కూడా ప్రభుత్వమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ సీజన్‌లో రైతులు ఎలాంటి పంటలను సాగు చేయాలనే విషయమై నిర్దిష్టమైన సలహాలతో పాటు మేలైన విత్తనాలు కూడా ప్రభుత్వం సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాసమస్యలను గాలికొదిలేశారు..

(మొదటిపేజీ తరువాయి)

మాదిరిగా కూటమి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు అవినీతిలో పోటీ పడి దోచుకుంటున్నారని విమర్శించారు. మద్యం షాపులతో పాటు బెల్టుషాపులు గ్రామానికి ఐదారు చొప్పున పుట్టగొడుగుల్లా వెలుస్తూ సమయపాలన లేకుండా యథేచ్ఛగా మద్యం విక్రయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలతో పాటు విద్యుత్ భారాలకు వ్యతిరేకం గా నిర్ధిష్ట సమస్యలను తీసుకొని సిపిఎం శ్రేణులు క్షేత్ర స్థాయి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 5వ తేదీన స్మార్ట్‌మీటర్లు పెట్టద్దని, పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని విద్యుత్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు విస్తతమైన ప్రచారం నిర్వహించాలని కోరారు. జిల్లాలో ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, అవి పరిష్కారమయ్యే వరకు దీర్ఘకాలిక పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, టి కష్ణమోహన్, సిహెచ్ మజుందర్, యన్ బాబూరావు, సిహెచ్ మణిలాల్, కొండయ్య పాల్గొన్నారు.

స్నూకర్స్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి-గిద్దలూరు

స్నూకర్స్ ఆడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

పట్టణంలోని నరవ రోడ్డులో అంబవరం గ్రామానికి చెందిన కొండా విజయ్ నూతనంగా ఏర్పాటు చేసిన క్లౌడ్ 9 స్నూకర్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్నూకర్స్ ఆటను ఆడి ఎమ్మెల్యే సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అంబవరం టీడీపీ నాయకులు వీర్ల అల్లూరయ్య, దప్పిలి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి పత్రంం ఇస్తున్న నాయకులు

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

పాటు రాష్ట్ర మంత్రి వర్గంలో చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, అధ్యక్షులు జుజ్జూరు జయంతిబాబు, ఉపాధ్యక్షులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసరావు, కొల్లూరు వెంకటేశ్వర్లు, కిలారి పెద్దబ్బాయి, కనపర్తి సుబ్బారావు, రైతులు పోలవరపు జనార్ధన్, చుండూరు శేషయ్య, షేక్ సైదా వలి, గొల్లపల్లి సురేష్, చెరుకూరి వాసు, గాలి నాగేశ్వరరావు, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

అద్దంకి సత్యవతి భర్త లేటు ముదిగొండ శంకరరావు వయసు 75 సం.లు రిటైర్డ్ ఉద్యోగి రాజీవ్ నగర్, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా, అను నేను తెలియజేయునది ఏమనగా నాతాలూకు ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో నా పేరిటరిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.2302/2002 ఒంగోలు మంగమూరు డొంక సర్వేనెంబర్250లో 9గదుల 48 అ.లు స్థలము నకు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులను తీసుకుని నేనుతేది 25.07.2025న కోర్టు దగ్గర జిరాక్స్ నిమిత్తం రాగా నా ఒరిజినల్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ కోసం కోర్టు సెంటర్లో నేను అంతా వెతికి అందరిని విచారించినాను కానీ దొరకలేదు. కావున దొరికిన వారు ఈ క్రింది చిరునామా కు గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరు చున్నాను

ఇట్లు
అద్దంకి సత్యవతి
భర్త ముదిగొండ శంకర్రావు
ప్లాట్ నెంబర్ 206, రాజేశ్వరి రెసిడెన్సి,
రాజీవ్ నగర్,ఒంగోలు
సెల్ నెం.8686454647

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S.No : 56/2025

కొత్తమాసు లక్ష్మి ...వాది
V/s.
మువ్వల సుబ్రహ్మణ్యం ....ప్రతివాది

To
మువ్వల సుబ్రహ్మణ్యం,
S/o (లేట్) ఆంజనేయులు, వ్యాపారము,
ఇంటి.నెం.12-31, పర్చూరు గ్రామం,
పర్చూరు మండలం, బాపట్ల జిల్లా,

పై దావాలోని వాది, మీ పై తన బాకీ రాబట్టు కొను నిమిత్తము పై దావాను పైకోర్టులో దాఖలు చేసి ఉన్నారు. మీకు పైకోర్టు నుండి సమన్లు పంపినను మీరు కావాలనే ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొన కుండా avoid చేయుచున్నందున, ఇందుమూలము గా మీకు తెలియజేయునదేమనగా పై దావాను గురించి మీకు ఏమైనా ఆక్షపణలు ఉన్న ఎడల మీరు గాని, మీ తరుపున వకీలు ద్వారాకాని ది.12-08-2025 న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీపరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియజేయు చున్నాము.

// కోర్టువారి ఉత్తర్వులతో //

చీరాల
28-07-2025

ఇట్లు
KAKANI VENKATA RAO, BA,
Advocate & Notary
Mutyalapet, CHIRALA-523157
Bapatla (Dist.) A.P.
Cell: 9440432671

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 240/2024

ముంజలూరి వెంకటగిరి శేఖర్ ...వాది
వర్సెస్
రామన బోయిన నాగేంద్రబాబు ...ప్రతివాది

To,
రామన బోయిన నాగేంద్రబాబు, తండ్రి
వెంకటేశ్వర్లు, బెస్త పాలెం, పొదిలి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది తావా ప్రాంసరీ నోట్ల పరిహారము రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను వై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతి వాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము మీకు తే:11-08-2025ది నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 11-08-2025 ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు, బి.ఎ.,బిఎల్,
అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 268/2024

ముంజలూరి రాఘువేంద్ర సునీల్ కుమార్ ... వాది
వర్సెస్
రామన బోయిన నాగేంద్రబాబు ... ప్రతివాది

To,
రామనబోయిన నాగేంద్రబాబు
తండ్రి వెంకటేశ్వర్లు, బెస్త పాలెం,
పొదిలి గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది తావా ప్రాంసరీ నోట్ల పరిహారము రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను వై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతి వాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము మీకు తే:11-08-2025ది నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం గం.10:30 ని.లకు పైవారి కోర్టులో హాజరై మీఆక్షేపణలు తెలియచేయవలెను. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 11-08-2025 ఇట్లు
తాటికొండ రామ మోహన్ రావు,
బి.ఎ.,బిఎల్,
అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా
సెల్ :9885636729.

దావా సమను

అండర్ ఆర్డరు 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 137/2019

పువ్వాడి చిన్నమ్మి మరియు వగైరా ... వాదులు
వర్సెస్
మోతుకూరి కొండలరావు మరియు వగైరాలు
..ప్రతివాదులు

టు
2వ ప్రతివాది :
మోతుకూరి కొండలరావు,తండ్రి పెద్ద నరసింహ:
3వ ప్రతివాది : మోతుకూరి నాగేశ్వరరావు
తండ్రి పెద్ద నరసింహ
ఇరువురి సాకిన్లు: పెదఅలవలపాడు గ్రామం,
పెదచెర్లోపల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది పర్మనెంట్ ఇంజక్షన్ కోరి మీపైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది. 01-08-2025 ది పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్సపార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// By Order of the Court //

వాయిదా తేది : 01-08-2028
కనిగిరి,
తేది.22-07-2025 **అబ్దుల్ గఫార్ షేక్**
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి.

ప్రకాశం జిల్లా, తాళ్లూరు మండలం, బొద్దికూరపాడు గ్రామ కాపురస్తులు, పోలంరెడ్డి ఇంద్రసేనారెడ్డి తండ్రి సూరారెడ్డికి చెందిన ఒరిజినల్ దస్తావేజులకు లింకు డాక్యుమెంట్లు (ధ్రువపత్రములు) పోయినవి. లింకు దస్తావేజులు నెంబర్ :1417/2013, 1418/2013, 1094/2005, 68/1969 గల ఈ ధ్రువపత్రములు జిరాక్స్ చేయించుకునే నిమిత్తం 23-07-2025న పొదిలి తాలూకా ఆఫీస్ వీధిలో పోయినవి. ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
పోలంరెడ్డి ఇంద్రసేనారెడ్డి,
తండ్రి సూరారెడ్డి,
బొద్దికూరపాడు గ్రామం,
తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.
Cell:9703777750.

నోటీసు

అండర్ ఆర్డరు 39 రూల్ 1 & 2, సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం. : 500/2019
ఓ.యస్.నెం. 137/2019

పువ్వాడి చిన్నమ్మి మరియు వగైరా .. పిటీషర్స్
వర్సెస్
మోతుకూరి కొండలరావు మరియు వగైరాలు
..రెస్పాండెంట్స్

టు
2వ రెస్పాండెంట్ :
మోతుకూరి కొండలరావు, తండ్రి పెద్ద నరసింహ
3వ రెస్పాండెంట్ :
మోతుకూరి నాగేశ్వరరావు, తండ్రి పెద్దనరసింహ
ఇరువురి సాకిన్లు: పెదఅలవలపాడు గ్రామం,
పెదచెర్లోపల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున పిటీషనర్ అండర్ ఆర్డర్ 39 రూల్ 1 & 2, సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి. పిటీషన్ మీ పైన దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది. 01-08-2025 ది పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తెల్పు కొనేది. లేనిచో మిమ్ములను ఎక్సపార్టీగా తీర్మానించ బడునని తెలుసుకొనేది.

// By Order of the Court //

వాయిదా తేది : 01-08-2028
కనిగిరి,
తేది.22-07-2025 **అబ్దుల్ గఫార్ షేక్**
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. 717/2019
IN
AR. CLAIM NO. 4/2018

The Citizen co-operative Society Ltd.
Branch at Ongole .....DHR
వర్సెస్
Chiditoti Ramanaiah & another ....JDRs

ఒకటవ JDR తాకట్టు ఉంచిన ఆస్తి పైపాసు కాబడిన అవార్డు ప్రకారం వేలం కావలసిన ఒకటవ JDR తాలూకు స్థిరాస్తి వివరము ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్- ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఒంగోలు- మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా అన్నవరప్పాడు గ్రామం R.S.No. 57/2, D.No. 37-1-413 (53) నంబరు గల 691.3 చ.గ.ల స్థలములో నిర్మించిన భవనము (875/1984 నంబరు దస్తావేజు దాఖలా ఆస్తి) కు హద్దులు.

తూర్పు : Plot No. C/5 of N. నాగేంద్రమ్మ
దక్షిణం : Plot No. B/4 of K.తిరుపాలు రెడ్డి
పడమర : సొసైటీ రోడ్డు
ఉత్తరం : సొసైటీ రోడ్డు
DHR Value: Rs. 1,00,00,000/-
SRo value: Rs 1,93,56,400/-
Ameen Value: Rs.7,00,00,000/-
వేలం వాయిదా : 31-07-2025
Further Hg. 14-08-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
25-07-2025 ఇట్లు
ముదివర్తి రాఘవరావు
పెళ్ళూరి వసుంధర
న్యాయవాదులు, ఒంగోలు
ప్రకాశం జిల్లా

దావా సమను

అండర్ ఆర్డరు 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం. 357/2023

షేక్ చిన్నమౌలాలి .....వాది
వర్సెస్
పసుపులేటి శ్రీనివాసులు ...ప్రతివాది

టు
ప్రతివాది : పసుపులేటి శ్రీనివాసులు
తండ్రి తిరుపతయ్య
సాటిన్: పడమటి కట్టక్రిందపల్లి గ్రామం & పోస్టు,
పామూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది దావా పైకము కోరి మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది.01-08-2025 ది పగలు 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్సపార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// By Order of the Court //

వాయిదా తేది : 01-08-2028
కనిగిరి,
తేది.22-07-2025 **అబ్దుల్ గఫార్ షేక్**
వాది తరపున న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.89/2024
In
A.S.No.

శ్రీరాం రామారావు .... పిటీషనర్
Vs
అన్నారెడ్డి నారాయణరెడ్డి ... రెస్పాండెంట్స్
వగైరాలు

To.
R1) అన్నారెడ్డి నారాయణరెడ్డి తండ్రి గంగిరెడ్డి,
పొదిలి రోడ్, దరిశి, దరిశి (గ్రామం) (మండలం)
ప్రకాశం జిల్లా.

పిటీషనరు అప్పీలు దాఖలు చేయుటలో గల ఆలస్యమును మన్నించమని కోరుచూ పిటిషను దాఖలు చేయగా, మీయొక్క హాజరు నిమిత్తం తేదీ: 22-08-2025 వాయిదా అయిఉన్నది. సదరు తేదీన అనగా 22-08-2025 ఉదయం 10.30 ని లకు మీరు గాని, మీ తరపు లాయర్ గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 22-08-2025

ఇట్లు
వి.రమణారెడ్డి
పిటిషనరు తరపు న్యాయవాది
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9441275441

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కు లను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెం దిన మొత్తం 31 మంది లబ్ధిదారులకు రూ.19,51,670 విలువ చేసే చెక్కులు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్య లతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ద్వారా ఈ ఆర్థిక సాయం అందజేశారు. మాజీ రాష్ట్రపతి, గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలాం జీవితం నుంచి యువత ఎంతో నేర్చు కోవాల్సిన అవసరం ఉందని, ఆయన పేర్కొన్నారు.

కంటి ఆపరేషన్లకు వాహనాల్లో తరలింపు

ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో 96 మంది కంటి ఆపరేషన్లకు మొదటి విడతగా శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఈనెల 19న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్‌కు వెళ్ళిన వారు తిరిగి 29వ తేదీన కనిగి రికి రానున్నారు. అదేరోజు రెండవ విడతగా ఆపరేషన్లకు తీసుకెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్య క్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నం బుల వెంకటేశ్వర్లు, పట్టణ యూత్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, టిడిపి నాయ కులు బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంక టరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, గుడిపాటి ఖాదర్, అచ్చాల రవి, తమ్మినేని సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాల అమలులో విఫలం

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి షమ్మీ

జెండా ఎగురవేస్తున్న ఎస్‌డి షమ్మీ

ప్రజాశక్తి-కనిగిరి

మహిళా చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫ లమైందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి షమ్మీ అన్నారు. కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఐద్వా కనిగిరి పట్టణ నాలుగవ మహాసభ ఉత్సాహభరి తంగా జరిగింది. ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎస్.డి. షమ్మీ, కార్యదర్శి కంకణాల రమాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొదట ఐద్వా జెండాను ఆవిష్క రించి మహాసభలను ప్రారం భించారు. మహాసభలకు ప్రమీల అధ్యక్షత వహించారు. మహాసభలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు తీవ్రమైన వివక్ష, అణచివేత, హింసను ఎదుర్కొంటు న్నారని తెలిపారు. కేవలం చట్టాలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చాలంటే ఉద్యమ పంథాలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై పెరుగుతున్న లైంగిక దౌర్జన్యం, గృహ హింస, దోపిడీ, సామాజిక తృణీకరణ అంశాలపై వారు తీవ్రంగా విమర్శిం చారు. మహిళలకు స్వయంకృషి ఆధారంగా ఉద్యోగ అవకాశాలు, భద్రత కల్పించే విధంగా ప్రభుత్వ విధానాలు మారాలన్నారు. సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరా టం చేయాలని అని ఎస్.డి. షమ్మీ పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు, యువతీ యువకులు ఈ మహాసభలో పాల్గొన్నారు. సభలో కనిగిరి పట్టణ ఐద్వా కమిటీ పని తీరును సమీక్షించారు. మహిళల సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మహాసభలో పలువురు కార్యకర్తలు మహిళల వాస్తవిక సమస్యలను ప్రస్తావిస్తూ ఉత్సాహజనిత చర్చలకు ముగింపు పలికారు. మహిళా ఉద్యమాన్ని మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా ఐద్వా స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ మహాసభల్లో ఐద్వా నాయకులు లక్ష్మీ ప్రసన్న, రమణమ్మ, తిరుపతమ్మ, ఎలీషమ్మ, ప్రమీల, చిన్నక్క, ఆదిలక్ష్మి వరలక్ష్మి, వెంకటమ్మ, తిరుపతమ్మ, సిఐటియు నాయకులు పిసి కేశవరావు, నరేంద్ర పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి : మండలంలోని చెరువుకొమ్ముపాలెంలో బోట్ల కోటేశ్వరరావు, బోట్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మాట్లాడుతూ పిల్లలందరూ గ్రీన్ లీడర్‌గా ఎదగాలని, ప్రకృతి, చెట్లు, పర్యావరణకు తొలి మెట్లు అన్నా రు. పుట్టిన రోజు సందర్భంగా అందరూ కలిసి మొక్కలు నాటడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పరాజు శ్రీను, పేరయ్య, సునీల్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే మనిషి మనుగడ

జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ చెన్న కృష్ణయ్య

మాట్లాడుతున్న డాక్టర్ చెన్న కృష్ణయ్య

ప్రజాశక్తి-పామూరు

విజ్ఞానం లేకుండా ప్రపంచం ముందుకు పోదని జెవివి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెన్న కృష్ణయ్య అన్నారు. జన విజ్ఞాన వేదిక పామూరు, సివిఎస్ పురం మండలం మహాసభలు ఆదివారం పట్టణంలోని ఆదిత్య డిగ్రీ కాలేజ్‌లో అబ్దుల్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ టి.చెన్న కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మూఢనమ్మకాలు పెరుగుతున్నా యని దక్షిణ కర్ణాటక రాష్ట్రంలోని ధర్మపురిలో మహిళల పట్ల జరుగుతున్న మూఢాచారాలు గు రించి వివరించారు. ఆధునిక కాలంలో జనంలో పెరుగుతున్న మూఢాచారాలు నివారించాలని, శాస్త్రీయ ఆలోచన విధానాలు పెరగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మూఢనమ్మకాల నిరోధక చట్టం తీసుకురావాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రజల్లో మూఢనమ్మకాల పట్ల చైతన్యం లాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో శాస్త్రీయ ఆలోచన విధానాలు పెంపొందించాలని, పుస్తకా ల్లోని విషయాలతో పాటుగా సమాజ విష యాలు శాస్త్రీయత పెంపొందించే విధంగా బోధ న జరగాలన్నారు. యుటిఎఫ్ సీనియర్ నా యకులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సమా జంలో మహిళల పట్ల ఉన్న వివక్షతను తొలగిం చాలని, వితంతువులను గౌరవించా లన్నారు. జిల్లా నాయకులు వెంకటేష్ మాట్లా డుతూ ఆగ స్టు 9, 10 తేదీలలో గిద్దలూరులో జరుగుతున్న జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు శ్రీనివాస్ రెడ్డి, పామూరు మండల కార్య దర్శి శంకర్ మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జి.సురేంద్ర, కార్యదర్శిగా కె.నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్, శంకర్, శైలజ, దేవరాజు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దొనకొండ : దొనకొండలోని ఎస్ఆర్ పెట్రోల్ బంకు ఎదు రుగా 29న విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మం డల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి కోరారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకా యమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూ చేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటు పోలయ్య, బత్తుల వెంకటసుబ్బయ్య, కాలూరి రమణయ్య, ఇండ్ల శ్రీని వాసరావు, భీమిని వెంకటేశ్వర్లు, పత్తికొండ వెంకటసుబ్బయ్య, నాగిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, తాల్లూరి నగేష్, పాతకోట కోటిరెడ్డి, గుంటు జాకోబు, తమ్మనేని సుబ్బారెడ్డి, షేక్.రసూల్‌బాషా, పాపా, గొంగటి పోలిరెడ్డి, వల్లమూడి బుజ్జి, పులిమి శివ, కిన్నెర ప్రసాద్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 638/2021

రమేష్‌కుమార్ టాంకు ...... వాది

వర్సెస్

మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు ..ప్రతివాది టు,
మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు, తండ్రి: శ్రీనివాసరావు, బంగారు వ్యాపారం, డోర్ నెం: 6-41, నక్కావారి వీధి, బేస్తవారిపేట గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన దావా నెంబరులో కోర్టు వారు ప్రతివాదికి ఎన్ని పర్యాయములు దావా సమన్సు పంపినప్పటికీ తీసుకోనందున, దావా సమన్సు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు. కావున మీరు పైన తెలిపిన దావా నెంబరులో వాయిదా 04-08-2025న ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకున్న అభ్యంతరములను మీరు గానీ, మీ తరుపున అడ్వకేట్ గారు గానీ హాజరై మీకున్న అభ్యంతరములను తెలియపరచగలరు. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు ఉత్తర్వులు పాలించగలరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 04-08-2025

నామా సుబ్బారావు,
న్యాయవాది,
మార్కాపురం- 523316.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 26/2023

బిట్వీన్:
చెప్పల్లి లక్ష్మి .... వాది

వర్సెస్

దొడ్డా పార్వతి మరియు వగైరాలు .... ప్రతివాది టు,
1) దొడ్డా శ్రీకాంత్‌రెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి (లేట్) హిందూ, వయసు: 38 సం॥లు, డోర్ నెం: 1-205-జె-24. ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా. డి-2.
2) దొడ్డా భవానీ ప్రసాద్, తండ్రి: సాంబశివారెడ్డి, (లేట్) హిందూ, వయసు: 34 సం॥లు, డోర్ నెం: 1-205-జె-24. ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా. డి-4.
3) దొడ్డా రామిరెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి, (లేట్) హిందూ, వయసు: 32 సం॥లు, డోర్ నెం: 1-205-జె-24. ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా. డి-5.
4) దొడ్డా మహేష్‌రెడ్డి, తండ్రి: సాంబశివారెడ్డి, (లేట్) హిందూ, వయసు: 29 సం॥లు, డోర్ నెం: 1-205-జె-24. ఇండోర్ ఫ్యాక్టరీ వెనుక, తర్లుపాడు రోడ్డు మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా. డి-6.

పైన తెలుపబడిన వాది, ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. కోర్టు నుండి ఎన్నిసార్లు దావా సమను పంపినను తీసుకొనుటకు నిరాకరించినారు. కావున పైన పేర్కొన్న దావాలో ప్రతివాదులకు దావా సమను నిమిత్తం తేదీ: 06-08-2025న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట ప్రతివాదులు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపు కొన వచ్చును. ప్రతివాదులు హాజరు కాని యెడల కోర్టు వారు దావాను పరోక్షముగా విచారించి ఉత్తర్వులు జారీ చేయుదురు.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 06-08-2025

ఇట్లు
డి.చిన్నహనుమానాయక్
వాది తరపు న్యాయవాది
మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 636/2024

నారు చిన్న సుబ్బారెడ్డి ..... వాది

వర్సెస్

నాగరాజు వెంకటేశ్వర్లు .... ప్రతివాది టు,
నాగరాజు వెంకటేశ్వర్లు, తండ్రి: వెంకటయ్య కొమరోలు (గ్రామం మరియు పోస్టు) పుల్లలచెరువు మండలం మండలం, ప్రకాశం జిల్లా.

వాది మీ పైన బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నందున ఆ దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 30-07-2025కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 30-07-2025

దొండపాటి గాంధీరెడ్డి,
న్యాయవాది, మార్కాపురం,
సెల్: 9000020664.

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 102/2018
ఇన్
ఇ.పి. 165/2015
ఇన్
ఓ.ఎస్. 112/2012

గాలి వెంకటేశ్వర్లు .... డిక్రీ హోల్డరు

వర్సెస్

1.బొల్లెపల్లి చిన్న రంగయ్య చనిపోయినందున వారి వారసులు
2.బొల్లెపల్లి క్రిష్ణమ్మ, భర్త: లేట్ చిన్న రంగయ్య
3.బొల్లెపల్లి స్వప్న, తండ్రి: లేట్ చిన్నరంగయ్య,
4.బొల్లెపల్లి స్వాతి, తండ్రి: లేట్ చిన్న రంగయ్య
5.బొల్లెపల్లి మోహనరావు, తండ్రి: లేట్‌చిన్నరంగయ్య
అందరూ ముటుకుల గ్రామస్తులు, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా
...... జడ్జిమెంట్ డెటార్స్

టు,
జె.డి.ఆర్-2
బల్లెపల్లి క్రిష్ణమ్మ, భర్త: లేట్ చిన్నరంగయ్య ముటుకుల గ్రామం, పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

పై ఇ.పిలో జె.డి.ఆర్-2 కు ఎన్ని పర్యాయములు ఆర్డర్ 21 రూల్ 66 సేల్ నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేయు చున్నందున ఘనమైన కోర్టు వార ఆర్డర్ 21 రూల్ 66 సేల్ నోటీసులను జె.డి.ఆర్-2 కు ప్రజాశక్తి డైలీ న్యూస్ పేపర్‌లో ప్రచురించమని కోర్టు వారు ఆర్డర్ వేసియున్నారు. సదరు కోర్టు వారి ఆర్డర్ మేరకు ఆర్డర్ 21 రూల్ 66 సేల్ నోటీసు వాయిదా తేదీ: 31-07-2025న ఉన్నది. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు గానీ, మీ తరపు వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయ డమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 31-07-2025

పి.సత్యనారాయణ
పి.నవీన్
న్యాయవాదులు, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 258/2023

అక్కల నాగేంద్రబాబు ..... వాది

వర్సెస్

మొగిలి వినయ్‌కుమార్ .... ప్రతివాది టు,
మొగిలి వినయ్‌కుమార్, తండ్రి: జనార్ధన్, వ్యాపారం, వివేకానంద వీధి, రెడ్డి మహిళా కళాశాల దగ్గర, మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన దావా నెంబరులో కోర్టు వారు ప్రతివాదికి ఎన్ని పర్యాయములు దావా సమన్సు పంపినప్పటికీ తీసుకోనందున, దావా సమన్సు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు. కావున మీరు పైన తెలిపిన దావా నెంబరులో వాయిదా 29-07-2025న ఉదయం 10:30 గంటలకు పైన తెలిపిన కోర్టులో హాజరై మీకున్న అభ్యంతరములను మీరు గానీ, మీ తరపున అడ్వకేట్ గారు గానీ హాజరై మీకున్న అభ్యంతరములను తెలియపరచగలరు. లేని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు ఉత్తర్వులు పాలించగలరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 29-07-2025

నామా సుబ్బారావు,
న్యాయవాది,
మార్కాపురం-523316.

నేడు ఎమ్మెల్యే ఆనందబాబు పర్యటన

ప్రజాశక్తి - వేమూరు

నక్కా ఆనందబాబు

శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు నియోజకవర్గంలో సోమవారం విస్తృత పర్యటన చేయనున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు తెలిపారు. ఉద్యాన శాఖ, అజంత సోయా లిమిటెడ్ సౌజన్యంతో ఆయన ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్, భట్టిప్రోలు, అద్దెపల్లి, ఐలవరం చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కొల్లూరు మండలం కిష్కిందపాలెంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్, భట్టిప్రోలు మండలం ఐలవరంలో చేనేత కార్మికులకు వర్క్ షెడ్స్ చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు. సురేపల్లిపంచాయతీలోని వేమవరంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

ఎస్ఐ భాగ్యరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న పిఎస్ఐ స్రవంతి

వెదుళ్ళపల్లి పిఎస్ఐగా స్రవంతి

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని వెదుళ్ళపల్లి పోలీసు స్టేషన్‌కు పిఎస్ఐగా స్రవంతి ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ భాగ్యరాజుకు ఆమె పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తామని అన్నారు.

రిటైర్డు ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దేశ సేవలో పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన నలుగురు ఆర్మీ ఉద్యోగులను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత మిలిటరీ ఉద్యోగులు కె రూబెన్, ప్రతిపాటి హనుమంతరావు, కళ్ళం నరేంద్ర కుమార్ రెడ్డి, బాచిన వెంకట రామారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాస్తి వెంకట మోహనరావు, రావి అంకమ్మ చౌదరి, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న అసోసియేషన్ కార్యవర్గం

'రియల్' ఏజెంట్ల అధ్యక్షునిగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి - బాపట్ల

భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక ఎన్జీఓ హోం ఆవరణలో అసోసియేషన్ అధ్యక్షులు తోట కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, కార్యదర్శి మొవ్వ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, కోశాధికారి ఒంగోలు రత్తయ్య, గౌరవ అధ్యక్షులు తిమ్మిడి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో బాబు నాగేంద్ర, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్లూరు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - చీరాల

వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్లూరు వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పేరాల సిఐటియు కార్యాలయంలో బయ్యా శంకర్ అధ్యక్షతన జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలగించిన ఆరోగ్య కార్యకర్తలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రీ డిపార్ట్మెంట్ విధానం వలన ఆ మహిళా ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రీ డిప్లయ్మెంట్ విధానం రద్దు చేసి ఎక్కడ వేతనాల పొందుతున్నారో అక్కడే విధులు నిర్వహించే విధంగా చూడాలని కోరారు. ఆన్‌లైన్ వర్క్ యాప్స్ తగ్గించి పని భారం తగ్గించాలని, పిఆర్సి నియమించి ఐఆర్ ఇవ్వాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్య శాఖ పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. ప్రతి పీహెచ్‌సిలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలని అన్నారు. వైద్యారోగ్య శాఖ ఉద్యోగులందరూ యూనియన్‌లో సభ్యత్వం తీసుకొని తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటంలో కలిసి రావాలని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఎంఎల్‌హెచ్‌పి సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎంఎల్‌హెచ్‌పిల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు పి మాధురి, సిపోరా, బాబురావు, శ్యామ్, మధు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు

పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో భోజనశాల భవన నిర్మాణానికి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.35 లక్షల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబోయే భవన నిర్మాణం ప్రతిష్టాత్మకంగా ఉండాలని అన్నారు. విద్యార్థులు భోజనం చేసేటప్పుడు కావలసిన సౌకర్యాలు ఇందులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చందలూరు గిరిజ, విద్యాదాత వడ్లవల్లి వీరనారాయణ, చందలూరు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మురకొండ సుబ్బారావు, తెలుగుదేశం నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భోజనశాలకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కృష్ణ ప్రసాద్

రైతులకు అండగా సహకార సంఘాలు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు అందించి వ్యవసాయంలో రైతులకు తోడ్పాటు అందించాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని అప్పికట్ల గ్రామంలో పిఎసిఎస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడారు. పిఎసిఎస్ నూతన అధ్యక్షులు ఆచంట విజయ్, డైరెక్టర్లు కోటేశ్వరరావు, కాలేషాతో ప్రమాణ స్వీకారం ఆదివారం చేయించారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల సహాయ, సహకారాలు అందించాలని కోరారు. తాము అధికారానికి వచ్చిన వెంటనే కాల్వల ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పంట కాలవలు, త్రాగునీటి చెరువుల్లో చెత్త వేయరాదనే బ్యానర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండలం అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, టిడిపి గ్రామ అధ్యక్షుడు చింతగుంపల అమర్నాథ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరేంద్ర వర్మ

పట్టణాభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునిసిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, ఎఎంసి చైర్మన్ కౌతవరపు జనార్ధనరావు, ఎఎంసి వైస్ చైర్మన్ శీరాం రమేష్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ సాంబశివరావు మాట్లాడుతూ వార్డుల్లో ప్రతి రోజు పర్యటించి పారిశుధ్యం, మురుగు నీటి పారుదల వంటి పనులు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. శాసన సభ్యులు కొండయ్య సహకారంతో పట్టణ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఎఎంసి చైర్మన్ జనార్ధనరావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానేని తన పరిధిలో కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణ మూర్తి, సుభాషిణి, హెడ్ మాస్టర్ సాల్మన్, వలివేటి మురళీకృష్ణ, డివి సురేష్, డాక్టర్ ఐ బాబూరావు, తిరుపతిరావు, చింతా రమేష్, గుర్రం బదరీనాథ్, గుద్దంటి రమేష్ బాబు, చెక్కా నారాయణ, దరియ సాహెబ్, దేవకి సుబ్బారావు, నరసింహారావు, శివాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

చైర్మన్ సాంబశివరావును సన్మానిస్తున్న దృశ్యం

చైర్మన్ జవహర్ దంపతులను సన్మానిస్తున్న ఆనంద్ బాబు

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు సత్కారం

ప్రజాశక్తి - వేమూరు

ఎస్సీ కమిషన్ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన కెఎస్ జవహర్‌ను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం ఘనంగా సత్కరించారు. గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో జవహర్ దంపతులను దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎస్సీ కమిషన్‌ను ప్రథమంగా ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీలో నేనని, అదీ కూడా సిఎం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని అన్నారు. దీని కి గత టిడిపి ప్రభుత్వ పాలనలో జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించినట్లు చెప్పారు. కమిషన్ నివేదికలో వెలుగు చూసిన అంశాలతో అనేక ప్రతిపాదనలు చేశారని గుర్తు చేశారు. ఎస్సి కమిషన్ ద్వారా దళిత, గిరిజనులకు అనేక ప్రభుత్వ పథకాలు, రాయితీలు అందుతున్నాయని అన్నారు. అలాంటి కమిషన్ చైర్మన్‌గా జవహర్‌ను నియమించడం అభినందనీయమని అన్నారు. బాధ్యతలు చేపట్టిన జవహర్ ద్వారా రాష్ట్రంలో దళిత, గిరిజనులకు అనేక ప్రయోజనకరమైన పథకాలు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టనుందని అన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వెంకటేష్

31న ఉద్ధం సింగ్ సంస్మరణ సభ

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

జలియన్ వాలాబాగ్ ఘటనలో భారతీయలను కాల్చి చంపిన బ్రిటిష్ అధికారిని శిక్షించిన ఉద్ధం సింగ్ 85వ సంస్మరణ సభను జయప్రదం చేయాలని దేశభక్త ప్రజా తంత్ర ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి కె వెంకటేష్ తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంకు సెంటర్‌లో జిల్లా కమిటీ నాయకులతో కలిసి ఆయన ఆదివారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 31న గుంటూరు బ్రాడీపేట యుటిఎఫ్ మీటింగ్ హాలులో నిర్వహించే ఉద్ధం సింగ్ సంస్మరణ సభకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, పిడిఎం నాయకులు వై వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి కోట నాయక్, విసికె మహిళా విభాగం అధ్యక్షురాలు కె జయసుధ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐక్యవేదిక నాయకులు

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మోడీ ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరిచే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆరోపిస్తూ, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు నగరంలో విస్తృత స్థాయిలో నిరసన కార్యక్రమాలు, ఇంటింటా ప్రచారం చేపట్టారు. విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోపే 'స్మార్ట్ మీటర్లు' తొలగించాలని, ట్రూఅప్ చార్జీల రద్దు కోరుతూ గాంధీనగర్, జెడ్పీ కాలనీ, ఆర్టీసీ కాలనీ, శివప్రసాద్ కాలనీ, కొత్తడొంక, మిలిటరీ కాలనీ, యానాది సంఘం, వడ్డివానుకుంట తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ కరపత్రాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో గూడెం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు రాంబాబు, ఎఐటియుసి నాయకుడు కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా టిడిపి నేత నారా లోకేష్ బాబు ప్రజలకు మద్దతుగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలగొట్టాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదానీ కంపెనీకి అనుకూలంగా స్మార్ట్ మీటర్ల అమలును ప్రోత్సహిస్తోందని విమర్శించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు నాయకుడు రాజశేఖర్, ఏఐఎఫ్‌టియు ఎం.ఎస్. సాయి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై అనేక విధాలుగా భారం పడుతోందని. రీచార్జి అయిపోతే ఏ క్షణమైనా విద్యుత్ కోతకు లోనయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్, నగర నాయకులు దామా శ్రీనివాసులు, సిహెచ్. చిరంజీవి, తంబి శ్రీనివాసులు, ధారా వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.కే. పీరు, హరికృష్ణ, టి.దాసు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, ఆనంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిద్ధయ్య

ప్రజల ఐక్యతతోనే
విద్యుత్ సంస్కరణలు వెనక్కి..: సిద్ధయ్య

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కార్పొరేట్లకు రాయితీలు కల్పించి.. సామాన్య ప్రజలపై భారాలు మోపే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తిప్పికొట్టాలంటే ప్రజల ఐక్యతతోనే సాధ్యమవుతుందని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైదరాబాద్) పూర్వ కార్యదర్శి సిద్ధయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని ఉప్పుగుండూరులో రజక కళ్యాణ మండపంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినియోగదారులను కొల్లగొట్టే అదానీ విద్యుత్ స్మార్ట్‌మీటర్లు ఆపాలని సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బాగున్న రెండు కోట్ల మీటర్లను తొలగించి.. అదానీ స్మార్ట్‌మీటర్లను బిగింపునకు ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. ఈ పాటికే కొన్ని ప్రాంతాల్లో బిగించిన స్మార్ట్‌మీటర్ల వల్ల విద్యుత్ బిల్లు గతం కంటే రెట్టింపు వస్తోందన్నారు. దీంతో సామాన్య ప్రజలు, చిన్న వ్యాపార సంస్థల వారు తల్లడిల్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సెకి ఒప్పందంతో రూ.1750 కోట్లు లంచం తీసుకొని అదానీతో ఒప్పందం కుదుర్చుకుందని, తద్వారా స్మార్ట్‌మీటర్ల బిగింపునకు శ్రీకారం చుట్టిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఒక్క మాట కూడా మాట్లాడకుండా అదానీకి అనుకూలంగా అవే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడి ప్రజలను ఐక్యం చేసేది సిపిఎం.. ఇతర వామపక్షాలే అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు టి.శ్రీకాంత్, ఎన్.రామారావు, కాకాని సుబ్బారావు, యు వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

29న కౌన్సిల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ నెల 31కు బదులుగా ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వర్లరావు ఒక ప్రకటనలో తెలిపారు.

మా పాలనలో కక్షలకు తావులేదు..

- ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమాన్ని అందిస్తున్నాం..
- మంత్రి బాలవీరాంజనేయస్వామి

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

తమ పాలనలో కక్షలు, కుట్ర రాజకీయాలకు తావులేదని రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ, వయో వృద్ధులు, వికలాంగులు మరియు సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్థానిక మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం చైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి చీమకుర్తి టిడిపి నాయకులు గొల్లపూడి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి స్వామి మాట్లాడుతూ కూటమి పాలన లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల మేర అప్పులతో రాష్ట్రాన్ని ముంచిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. బర్లీ పొగాకును 230 కోట్ల రూపాయలు పెట్టి రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఒంగోలులోని జిల్లా పాలకేంద్రాన్ని తిరిగి ప్రారంభించే దుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి టిడిపిలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఆ కోవలోనే మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ పదవికి మన్నం రాజేశ్వరిప్రసాద్ ఎంపిక అని పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఏఎంసి అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఏఎంసీ అభి వృద్ధికి నూతన పాలకవర్గం మంచి కృషి చేయాలన్నారు. వారికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి, వైఎస్ చైర్మన్ షేక్ ఖాజావలి మరియు డైరెక్టర్లతో ఏఎంసీ సెక్రటరీ పి దానమ్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, యర్రగొండపాలెం ఇన్‌చార్జి జి.ఎరిక్షన్‌బాబు, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర సెక్రటరీ అడకా స్వాములు, వివిధ మండలాల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, తేళ్ల మనోజ్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుకూరి వెంకటేశ్వరరావు(బాబు), మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, చెరువు నీటి సంఘం అధ్యక్షులు ఎం రంగనాయకమ్మ, ఒంగోలు కార్పొరేషన్ 39వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్, పలువురు టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'లో వైసిపి నేతలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నల్లూరి గార్డెన్స్ పక్కన నిర్వహించిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాబోయే కాలంలో వైసిపి అధికారంలోకి వస్తుందని, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరు రవిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసగించిందని అన్నారు. ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాల్ని ప్రజలు ఎండగట్టాలన్నారు. ముందుగా ఈతముక్కల నుండి కొత్తపట్నం వరకు భారీ స్థాయిలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో, పార్టీ సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జూపూడి ప్రభాకర్ మాదాసి వెంకయ్య కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, ఆళ్ల రవీంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి, జడ్పిటిసి సైకం శారద, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పిచ్చిరెడ్డి, కాకుమాని రాజశేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాగులు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

10 ల్యాప్‌టాప్‌లు, నగదు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సిఐ నాగరాజు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌లో బ్యాగ్స్ దొంగిలించిన వ్యక్తిని ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 10 ల్యాప్‌ట్యాప్‌లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు రూ.2.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలియజేశారు. ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సిఐ వై.నాగరాజు మాట్లాడుతూ ఒంగోలు ఆర్టీసి బస్టాండ్‌లో జరుగుతున్న దొంగతనాలపై జిల్లా ఎస్‌పి ఏఆర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్‌పి ఆర్.శ్రీనివాసరావు తనను, ఎస్ఐ ఎం.సువర్ణ, సిబ్బందిని కేసు ఛేదించేందుకు నియమించారన్నారు. ఒంగోలు ఆర్టీసి బస్సు స్టాండ్‌లో బస్సుల్లో ప్రయాణించేవారు వారి వెంట తెచ్చుకున్న బ్యాగులను బస్సుల్లో పెట్టి టిఫిన్, లేదా భోజనం కోసం దిగే వారిని గమనించి నిందితుడు కందుకూరుకు చెందిన వీసా రమేష్ బాబు గమనించేవాడన్నారు. అతను ప్రయాణికుడిలా బస్సు ఎక్కినట్లు నటించి, బ్యాగులు సీట్లు ఉన్నచోట, తన వద్ద ఉన్న ఖాళీ బ్యాగ్ పెట్టి, చాకచక్యంగా వాటిని దొంగిలించేవాడన్నారు. ఈనెల 5వ తేదీ 12.30 గంటల సమయంలో ఒంగోలు ఆర్టీసి బస్టాండ్ వద్దకు విజయవాడ నుండి తిరుపతి వెళుతున్న బస్సులో పి.సుధాకర్ బ్యాగును బస్సులో పెట్టి ఆర్టీసి బస్టాండ్‌లో నీళ్ల కోసం దిగాడన్నారు. నిందితుడు వీసా రమేష్ బాబు బ్యాగ్ తీసుకొని అందులోని రూ.5 వేలు, విలువైన పత్రాలు దొంగిలించాడన్నారు. ప్రయాణికుడు పి.సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. బస్టాండ్‌లోని కెమెరాల ఆధారంగా దొంగను గుర్తించి అతనిని ఒంగోలు భాగ్యనగర్ వద్ద అరెస్టు చేసి వివిధ కేసులకు సంబంధించిన 10 ల్యాప్‌టాప్‌లు, రూ.1000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రతిభ కనపరిచిన ఒంగోలు వన్ టౌన్ సిఐ వై.నాగరాజు, ఎస్ఐ ఎం.సువర్ణ, ఎఎస్ఐ కె.సురేష్, హెడ్ కానిస్టేబుళ్లు ఎం.సాయి, జి.విజయ్, కానిస్టేబుల్ ఎం.అనీల్‌ను జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ అభినందించారు.

'మానవత' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రమాణ స్వీకారం చేస్తున్న మారెళ్ల

ఒంగోలు నగరంలో గత సంవత్సర కాలంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఎలమందారెడ్డి కొనియాడారు.. ఒంగోలు వర్మ గ్రాండ్ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్థ ద్వారా ఫ్రీజర్ బాక్స్‌లను, శాంతి రథాన్ని అందించిన దాతలందరినీ అభినందించారు సంస్థ నూతన చైర్మన్‌గా మారెళ్ళ సుబ్బారావు, వైస్ చైర్మన్‌గా మంగళగిరి నరసింహారావు, అధ్యక్షులుగా పి.శరభలింగాచారి, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్‌గా పి.రామసుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డి.చంద్రశేఖర్, కార్యదర్శిగా ఎం.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎం.భోజిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ జిల్లా డైరెక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6న 'చుండూరు' స్మారక సభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చుండూరు దళిత నరమేధ స్మారక ఆగస్టు 6న సభలు జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడారు. సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కె.రవి, దేవరపల్లి గోపి, రాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మౌర్య హోటల్ వ్యవస్థాపకులు, ఏకెవికె విద్యాసంస్థలు, ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీ మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బత్తిన నరసింహారావు వర్ధంతి సందర్భంగా టంగుటూరు మండలం, మర్లపాడులో వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కొమ్మి నరసింగరావు, ఓబిసి రాష్ట్ర మాజీ కార్యదర్శి రావులపల్లి నాగేంద్రయాదవ్, మౌర్య ఎండి బత్తిన మహేష్, టిడిపి మహిళా నాయకురాలు ఎం.నారాయణమ్మ, సునీత, మాజీ సర్పంచ్ రమాదేవి పాల్గొన్నారు..

రోడ్డు ట్రాన్స్‌పోర్టు మహాసభలకు జిల్లా నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహాసభలకు వెళుతున్న నేతలు

త్రివేండ్రంలో జులై 29 నుండి 31 వరకు జరగనున్న ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ 12వ మహాసభల్లో పాల్గొనేందుకు ప్రకాశం జిల్లా నుండి ప్రతినిధులుగా గంటెనపల్లి శ్రీనివాసులు, ఎం. అయ్యప్పరెడ్డి, దాసరి మల్లికార్జున రావు, తంబి శ్రీనివాసులు ఆదివారం ఒంగోలు నుండి బయలుదేరారు. రాష్ట్ర స్థాయి సమస్యలను జాతీయ వేదికపై వినిపించేందుకు, కార్మికుల హక్కుల కోసం కృషిచేసే లక్ష్యంతో ఈ మహాసభల్లో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. మహాసభల్లో వేతనాలు, ఉద్యోగ భద్రత, ప్రైవేటీకరణ వంటి కీలక అంశాలపై చర్చ జరపనున్నట్లు పేర్కొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 సెక్షన్ పరిధిలో చెన్నకేశవమాన్యం, సోనియా గాంధీ నగర్, రెవెన్యూ కాలనీ, ఎన్‌టిఆర్ పార్క్ తదితర ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం

కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టత ఇనుమడింపజేసి భారత రక్షణ రంగం బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శం కావాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. కలాం వర్ధంతి సందర్భంగా పట్టణంలోని తవ్వకాలువ వద్ద ఉన్న కలాం విగ్రహానికి పూలమాల వేసే ఘనంగా నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అన్నారు. కార్యక్రమంలో పఠాన్ రాజేష్, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, జనసేన నాయకులు విన్నకోట సురేష్ పాల్గొన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కలాం విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, ఇ హరిబాబు, జిట్టా శ్రీనివాసరావు, ఎం సుధీర్ కుమార్, ఎల్‌పి కుమార్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

రేపల్లె : భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాంకు వైసిపి పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరి స్థానిక ఎబిఆర్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న కలాం విగ్రహానికి పూలమాలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ 'కలలు కనండి. వాటిని సాకారం చేసుకోండి' అంటూ యువతను తట్టి లేపిన అబ్దుల్ కలాం ఆదర్శమని అన్నారు. క్షిపణి శాస్త్రవేత్త, దార్శనికుడైన ఆయన మాటలు యువతకు స్ఫూర్తిదాయకం అన్నారు. కలాం జీవితం యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అన్నారు. కార్యక్రమంలో చెమట బాలాజీ, చదలవాడ శ్రీనివాసరావు, చిత్రాల ఒబేదు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బాపట్ల రోటరీ ప్రతినిధులు

రేపల్లెలో కలాంకు నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

కోలలపూడిలో కుక్కల స్వైరవిహారం

- చోద్యం చూస్తున్న అధికారులు
- కుక్కకాటుకు చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి
- సర్పంచ్ సొంత నిధులతో కుక్కల పట్టివేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మండలంలోని కోలలపూడి గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కల నిర్మూలనకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అనర్థాలు తలెత్తుతున్నాయి. వీధుల్లో వచ్చి, పోయే వారిపై కుక్కలు దాడులు చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. జనాభాతో పోటీపడుతూ పెరుగుతున్న కుక్కలను నిరోధించేందుకు చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం నిద్రపోతుంది. గత కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీలో కుక్కలు నిరోధించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కుక్కల నియంత్రణకు పంచాయతీలు నిధులు కేటాయించి చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసేవారని చెబుతున్నారు. కొద్దిరోజుల క్రితం గ్రామంలో కుక్కలు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజలను భయపెడుతున్నాయి. రాత్రి సమయాల్లో వీధుల్లోకి రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. మనుషులనే కాకుండా పశువుల కొష్టంలో లేగ దూడలపై సైతం కుక్కలు దాడులు చేస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికి 12 మంది కుక్కకాటుకు గురై మార్టూరు ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఎస్సి కాలనికి చెందిన గాలి ఏసులు (65) కుక్కకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో కలకలం రేగింది. గత పదిరోజులుగా అధికారులకు కుక్కల బెడద గురించి చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ నెల 6న ద్రోణాదుల సుగాలి కాలనిలో ఇంటిముందు ఆడుకుంటున్న 12ఏళ్ల బాలుడు బాణావత్ లక్ష్మి కుమార్‌ను పిచ్చి కుక్క దారుణంగా కరవడంతో ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గతంలో కుక్కలను విద్యుత్ షాక్‌తో చంపి డంపింగ్ యార్డులో పూడ్చేవారు. వాటిని హింసపెట్టి చంపుతున్నారంటూ జీవకారుణ్య సంస్థ కోర్టును ఆశ్రయించడంతో కుక్కలను చంపకూడదని కోర్డు ఆదేశించింది. కుక్కల సంఖ్య పెరిగి ప్రజలపై దాడులు చేస్తుండటంతో ర్యాబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉంది.

కుక్కలను వలతో పడుతున్న పంచాయితీ సిబ్బంది

కుక్క కరిస్తే జాగ్రత్తలు అవసరం

కుక్క కరిచిన వెంటనే యాంటీ ర్యాబిస్ వాక్సిన్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కుక్క కరిచిన రోజు నుంచి 3, 7, 28 రోజుల్లో విడతల వారీగా ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా లభించే ఈ ఇంజెక్షన్ చేయించుకోవాలని చెబుతున్నారు. కుక్కల బెడద నివారించేందుకు వాటికీ సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించాలని, కానీ అదీ అమలుకు నోచుకోవడం లేదని అంటున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్పందించిన కోలలపూడి సర్పంచ్

గ్రామంలో 12 మందికి పైగా కుక్కలు కరవడంతో సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ స్పందించారు. తన సొంత నిధులు వెచ్చించి కుక్కలను పట్టే బృందాన్ని గ్రామానికి పిలిపించి 65 కుక్కలను బంధించారు. వీటిని దూరప్రాంతాల్లో సురక్షితంగా వదిలి పెడతారని తెలిపారు. గ్రామంలో ఇంకా మిగిలిన కుక్కలను రెండు రోజుల్లో పట్టి వేస్తామని ప్రజాశక్తికి తెలిపారు.

ముప్పవరం బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని ముప్పవరం బైపాస్ రోడ్డు పనులు ఆదివారం ప్రారంభం అయ్యాయి. తెలుగుదేశం సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు పనులు ప్రారంభించారు. ముప్పవరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు మంత్రి గొట్టి పాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ట్రాఫి క్ సమస్య పరిష్కరించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణమే సరైన మార్గమని, అందుకు ప్రస్తుతం రూ.2కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి వీలైనంత త్వరలో బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

పనులు ప్రారంభిస్తున్న కుక్కపల్లి ఏడుకొండలు

బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వాటర్ డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ కుక్కపల్లి ఆంజనేయులు, సొసైటీ అధ్యక్షులు అలంనేని బ్రహ్మానంద స్వామి, చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ కోన రఘుపతి

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయాలని మాజీ ఎంఎల్ఎ కోన రఘుపతి కోరారు. 'బాబు షఉరిటీ, మోసం గ్యారంటీ' అని ప్రజలకు ఆర్థమైందని అన్నారు. మండలంలోని ఈస్ట్ పిన్నిబోయిన వారిపాలెంలో వైసిపి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మొదటి నుంచి అబద్ధాల చెప్పుకుంటూనే పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి చూసిన ప్రజలు ఇప్పుడు ఆవి అందకపోవటంతో తీవ్ర నిరాశకు గురౌతున్నారని అన్నారు. పథకాలు ఇవ్వకపోయిన పర్వలేదని, ఇచ్చిన పథకాలు తొలగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మురుప్రోలు ఏడుకొండలరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, కోకి రాఘవరెడ్డి, పిన్నిబోయిన ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

ఇంకొల్లు సీఐపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని దగ్గుబాడు సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను దూషించి, దాడి చేసిన ఇంకొల్లు సీఐ రమణయ్యపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు కోరారు. సర్పంచ్ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను దగ్గుబాడులోని ఆయన నివాసంలో వివిధ దళిత సంఘాల నాయకులు కలిసి పరామర్శించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఫోటో తీసేసి ఆ స్థానంలో రాజకీయ నాయకుల ఫోటోలు పెట్టలేదనే కారణంతో సర్పంచిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి దూషించి దాడి చేయడం హేయమైన చర్యని అన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన, కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాలెపోగు రాంబాబు, గెరా స్వరాజ్, ఇసాక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలానికి చెందిన ఉపాధ్యాయుడు గుత్తి వెంకటేశ్వర్లుపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సిద్ధం పాపారావు అధికారులను ఒక ప్రకటనలో ఆదివారం కోరారు. యుటిఎఫ్ వేటపాలెం మండల అధ్యక్షుడు పింజల శ్రీనివాసరావుపై కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తూ ఎంఈఓ సహకారంతో శ్రీనివాసరావు వైకల్యంకు సంబంధించిన ఎస్ఆర్ కాపీలు బయట వ్యక్తులకు అందజేసి వాటి ఆధారంగా డిఎంహెచ్ఒకు ఫిర్యాదు చేయించినట్లు తెలిపారు. ఈ అంశంపై తాము డిఇఓకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో కూడా ఉపాద్యాయుడు గుత్తి వెంకటేశ్వర్లు నిబంధనలు ఉల్లంఘించినట్లు యుటిఎఫ్ నేతలు ఆరోపించారు. ఎన్‌రోల్మెంటు లేని సూదివారిపాలెం పాఠశాలను ఇష్టపూర్వకంగా కోరుకుని అక్కడ విధులకు హాజరు కాకుండా వేటపాలెం మండలంలో పోస్టింగ్ కోసం పైరవీలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అతనికి దొనకొండ మండలంలో పోస్టింగ్ ఇచ్చినప్పటికీ అక్కడ కూడా విధులకు హాజరు కాలేదని, ప్రభుత్వ నియమాలు పాటించండం లేదని పేర్కొన్నారు. ఈ క్రమంలో గుత్తి వెంకటేశ్వర్లుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్జెడీ, కమిషనర్‌లకు ఫిర్యాదు చేస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బండి బిక్షాలుబాబు, జిల్లా కార్యదర్శి పాలేటి సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు సీతారామరాజు, వేటపాలెం మండల అధ్యక్షుడు పింజల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ తెలిపారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న షేక్ పెదమస్తాన్

దూదేకుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని షాధిఖానాలో నూర్ భాషా దూదేకుల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. సంఘం అధ్యక్షునిగా షేక్ మదీనా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూరు బాషా యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సిఎం చంద్రబాబు నూర్ భాషా దూదేకుల ఆర్థిక సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో దూదేకులు ఏకతాటిపై ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ దూదేకుల దావూద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు, పిల్లలకు సర్టిఫికెట్‌లో లోపాలు జరుగుతున్నాయని వివరించారు. నూతన కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొటికలపూడి శ్రీను, అద్దంకి యూత్ అధ్యక్షులు ఎలిల్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి షేక్ సైదావలి, కె మీరా వలి, ఉపాధ్యక్షులు అహమ్మద్, షేక్ అంజయ్య, గౌరవ అధ్యక్షులు వేల్పూరి మస్తాన్ వలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, ఎంప్లాయిస్ ఆర్గనస్ సెక్రెటరీ సర్ఫరాజ్, రాష్ట్ర కార్యదర్శి అహ్మద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుభాని పాల్గొన్నారు.

ముగిసిన టైప్ రైటింగ్ పరీక్ష

ప్రజాశక్తి - రేపల్లె

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాల్లో టైప్ రైటింగ్ పరీక్షలు జరుగుతున్నట్లు టైప్ రైటింగ్ ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలో టైపు రైటింగ్ ఇంగ్లీషు లోయర్ 30 మంది, హయ్యర్ 15మంది, జూనియర్ గ్రేడ్ 7గురు, తెలుగు హయ్యర్ ఒకరు, లోయర్ ఒకరు కలిపి 54 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దేవిడ్ రాజు పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.

ప్రజాశక్తి
సోమవారం 28 జూలై 2025
7

తగ్గుతున్న భూముల కౌలు ధరలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గతేడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది భూముల కౌలు ధరలు భారీగా తగ్గుతున్నాయి. రైతుల సొంత భూములతో పాటు దేవాదాయ భూముల కౌలు ధరలు కూడా ఈ ఏడాది భారీగా దిగివచ్చాయి. గత నాలుగేళ్లుగా చూసుకుంటే ప్రతి యేడు కౌలు ధరలు పెరుగుతూ వచ్చాయి. మూడేళ్ల క్రితం వరకు మిర్చి ధరలు బాగా ఉండటంతో మిర్చి సాగు చేయటానికి కౌలు రైతులు ముందుకు వచ్చి భూములు కౌలుకు తీసుకోవడంతో క్రమంగా పెరుగుతూ వచ్చాయి. మిరప సాగు కోసం కౌలు రైతులు గతంలో పోటీపడి ఎకరాకు రూ.25వేల నుంచి భూమి స్వభావం, భూమి ఎత్తు పల్లాలు, నీటి వసతి, రోడ్డు వసతిని బట్టి రూ.50వేల వరకు కౌలు చెల్లించి పొలం తీసుకున్నారు. గత రెండేళ్లుగా మిరప ధరలు తగ్గిపోవటంతో మిరప సాగు క్రమేపి తగ్గింది. శనగ, పత్తి, మొక్కజొన్న పంటల సాగు ఉన్నప్పటికీ వాటికి మిరప, పొగాకు ధరలు బాగా ఉన్నప్పుడు వచ్చిన ఆదాయం రాదు. కావున వాటి సాగుకు రైతులు పొలం కౌలు తగ్గించి తీసుకునేవారు. ఈ పంటలకు ఎకరాకు రూ.20వేలకు మించి కౌలు గత నాలుగేళ్లుగా లేదు. గత మూడు, నాలుగేళ్లుగా మిరప సాగుతో పాటు గతేడాది పొగాకు సాగుకు రైతులు పోటీపడి పొలం కౌలుకు తీసుకున్నారు. గత వ్యవసాయ సీజన్లో 2023-24లో తెల్లబర్లి, నల్లబర్లి తోపాటు వర్జీనియా (బేరన్) పొగాకు ధరలు బాగా పలకడంతో 2024 -25లో ఆ పొగాకు పంట ఎక్కువగా సాగు చేసేందుకు రైతులు కౌలు ధరలు పోటీపడి పెంచారు. అనూహ్యంగా ఈ ఏడాది పెరిగిన పొగాకు సాగుకు తోడు రైతులను పొగాకు సాగుకు ప్రోత్సహించిన కంపెనీలు పొగాకు కొనుగోలు చేయకుండా మొండికి వేయటం, కొన్న ధరల్లో కోత వేయటం, ఆంక్షలు పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మిర్చి పంట గతం కంటే తక్కువ విస్తీర్ణంలో సాగుచేసిన వాటికి ధరలు లేక నష్టాలు పాలయ్యారు. తెల్ల, ఎర్ర శనగల తోపాటు మొక్కజొన్న పంట ధరలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ పంటలో కూడా పంట పండిన గిట్టుబాటు కానీ ధరలతో లాభాలు రాని పరిస్థితి రైతులకు ఉంది. దీనితో ఈ ఏడాది కౌలు రైతుల భూములు కౌలుకు తీసుకొని సాగు చేయటానికి వెనకడుగు వేస్తున్నారు. ఈ సంఘటనలతో కౌలు ధరలు భారీగా పడిపోయాయి. గతేడాది ఎకరా రూ.30 వేలకు తీసుకున్న పొలం ఏడాది రూ.15 వేల నుంచి రూ.20వేల లోపే కౌలు ధర పలుకుతుంది.

ఇంకొల్లు ప్రాంతంలో ఖాళీగా ఉన్న కౌలు భూములు

దిగివచ్చిన దేవాలయ భూముల కౌలు ధరలు

గత నాలుగేళ్లుగా దేవాలయాలకు సంబంధించిన భూముల కౌలు ధరలు రైతులు పోటీపడి పెంచుకున్నారు. ఎకరం రూ.30వేల నుంచి రూ.35వేల వరకు కొన్ని ప్రాంతాల్లో రూ.40 వేల వరకు బహిరంగ వేలంలో పొలం పాట పాడుకున్నారు. కానీ రైతులకు వచ్చిన నష్టాలతో దేవాలయ భూములు కౌలుకు తీసుకున్న రైతులు కౌలు అధికం చెల్లించలేక ఈ ఏడాది వదిలేశారు. దీంతో పలు దేవాలయాలకు సంబంధించిన కౌలు భూములను అధికారులు మళ్లీ కౌలు వేలం పాటలు బహిరంగంగా నిర్వహించారు. ఈ ఏడాది కౌలు ధరలు చూసుకుంటే గతంలో కన్నా సగానికి సగం తగ్గించి పాటలు పాడుకున్నారు. ఎకరం రూ.16 వేల నుంచి రూ.20వేలకు మించి బహిరంగ పాట జరుగలేదు. ఇటీవల ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాలతోపాటు పర్చూరు నియోజకవర్గంలోని పర్చూరు, ఇంకొల్లు, ఇడుపులపాడు, కొనికి, తదితర దేవాదాయ గ్రూపులకు సంబంధించిన పొలం కౌలు ధరలే నిదర్శనం.

పొగాకు తోపాటు మిర్చి నష్టాలు కారణం

పొగాకు పంట కంపెనీలు ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం, కొన్నా కూడ తూతూ మంత్రంగా కొనుగోలు చేసి ఆంక్షలతో సగం పొగాకును వెనక్కు వేసి రైతులను ఇబ్బంది పెట్టటంతో రైతులు పొగాకు సాగు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. మిర్చి పంట సాగు చేసిన రైతులు మిర్చికి నల్లి, దోమ తదితర తెగుళ్ల వ్యాపించి పంట పండక పోవటం, పండిన పంట దిగుబడి తగ్గటంతో మిర్చ సాగుపై రైతుల్లో ఆసక్తి తగ్గింది. ధరలు ఆశించిన స్థాయిలో లేక క్వింటాలు రూ.10వేల నుంచి రూ.13వేల లోపే మంచి రకం ధరలు పలుకుతుంది. పండిన పంట అమ్ముడుపోక పెట్టిన పెట్టుబడులు వెనక్కు రాక రైతులు కళ్ళముందే పంట ఉత్పత్తుల నిల్వలు పేరుకుపోవడంతో రైతులు అప్పుల పాలై నష్టాల పాలయ్యారు. దీంతో ఈ ఏడాది కౌలు సాగుకు రైతులు ముందుకు రావడం లేదు.

పెరిగిన పెట్టుబడులు

గత కొన్నేళ్లుగా పండిన పంటలు అమ్మకం ధరలను పోల్చుకుంటే పంటలు సాగు చేయటానికి రైతులకు పెట్టే పెట్టుబడుల ధరలు పెరిగి పోతున్నాయి. గతంతో పోల్చుకుంటే పంట ఉత్పత్తుల ధరలు ఏటేటా దిగజారుతున్నాయి. పొలం సాగుకు అవసరమయ్యే పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. దుక్కి ధున్నిన నాటి నుంచి విత్తనాలు, నాట్లు, నీటి ఖర్చుతో పాటు పురుగు మందులు, ఎరువులు, కలుపుతీత, కోత కూలి, ఆయిల్ ధర, పట్టాలు, బొంగులు తదితర ఖర్చులు పెరిగి పోయాయి. పండించటానికి అవసరమైన పెట్టుబడి ఖర్చులు మూడింతలు పెరిగాయి.

వ్యవసాయంలో కౌలు రైతుల సాగే ప్రధానం

సాంప్రదాయ వ్యవసాయం చేసే సామాజిక వర్గాల రైతులు వ్యవసాయానికి దూరంగా ఉంటూ పొలాలు కౌలుకు ఇవ్వటంతో ప్రస్తుతం వ్యవసాయ రంగంలో సుగానికి పైగా సాగు కౌలు రైతులే సాగు చేస్తున్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసే రైతాంగం పిల్లల చదువులు, పిల్లల ఉద్యోగాల పేరుతో పొరుగు రాష్ట్రాలు, పొరుగు ప్రాంతాలైన కర్ణాటక వంటి ప్రాంతాలకు వలస వ్యవసాయానికి వెళ్లారు. దీంతో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ పొలం కౌలు రైతులే సాగు చేస్తున్నారు. వీరు ఎక్కువగా దళిత, పేద వర్గాలకు చెందినవారే ఉంటున్నారు. వీరికి మొదట్లో వ్యవసాయం అనుకూలంగా ఉన్నప్పటికీ మారిన పరిస్థితులతో పూర్తిగా నష్టపోతున్నారు. వ్యవసాయం చేసే కంటే కూలి పనులకు వెళితే హాయిగా ఏ రోజు డబ్బులు ఆరోజు తెచ్చుకొని అప్పుల బాధ లేకుండా జీవించవచ్చన్న ఆలోచన చేస్తున్నారు. సొంతగా శ్రమ చేసిన అశ్రమ కూడా వృధా అవుతుందని, అలాంటప్పుడు వ్యవసాయం చేయటం ఎందుకని కౌలు రెతులు అంటున్నారు. పొలం చేసి నష్టపోయే కంటే ఊరకవుండి కూలీ పని ఉన్నపుడు ఏదో ఒక పని చేసుకుని జీవించటం ఉత్తమమని అంటున్నారు. దీంతో ఈ ఏడాది పొలం కౌలుకు తీసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది.

కొమ్మమూరు కాలువకు కొత్త కళ

- కాలువల ఆధునీకరణ
- నూతన షట్టర్ల నిర్మాణం
- గుర్రపు డెక్క తొలగింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - పర్చూరు

కృష్ణా వెస్టన్ డెల్టా పరిధిలోని చివరి ఆయకట్టుగా ఉన్న నియోజకవర్గంలోని కొమ్మమూరు కాలువ ఆధునీకరణ పనులు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు కృషితో పరుగులు తీస్తున్నాయి. ధాన్యాగార మండలాలైన కారంపోడు, పర్చూరు, చిన్నగంజాం మండలాల్లోని చివరి ఆయకట్టు భూములకు కొమ్మమూరు కాలువ సుమారు 40 కిలోమీటర్లు ప్రవహించి భూములను సస్యశ్యామలం చేస్తుంది. దశాబ్దాలు తరబడి ప్రధాన కాలువ, దాని ఉపకాలవలకు ఎలాంటి మరమతులు లేకపోవడంతో నీరు చివరి భూములకు అందడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.3కోట్ల వ్యయంతో కాలువల ఆధునీకరణ పనులు చేపట్టారు. చివరి ఆయకట్టు రైతుకు నీరు అందించేలా కాలువల పనులు చేస్తున్నారు. చిన్నగంజాం మండలంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక శిథిలావస్థకు చేరిన రాజు బంగారు పాలెం హెడ్ స్లోయిస్ (సంతరావూరు) వద్ద రూ.90 లక్షలతో పునర్నిర్మాణానికి నూతన షట్టర్లు ఏర్పాటు చేశారు. ఉప్పుగుండూరు ప్రాంతంలో రూ.5 లక్షలతో నూతన షట్టర్లు, కొమ్మమూరు ప్రధాన కాలువలో గుర్రపు డెక్క, జంగిల్ రూ.3కోట్లతో తొలగించారు. సాగునీటి సంఘం ఆధ్వర్యంలో కొమ్మమూరు కాలువ 81 కిలోమీటర్ల నుంచి 112వ కిలోమీటర్ వరకు జంగిల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా చేస్తున్నారు. కాలువల ఆధునీకరణ పనులతో కొమ్మమూరు కెనాల్ చివర ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాజుబంగారుపాలెం వద్ద నూతన షట్టర్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కొమ్మమూరు కాలువ కట్టలు బలోపేతం చేసిన దృశ్యం

రామానంద ఆశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిభిరం ఆదివారం నిర్వహించారు. వైద్య పరీక్షల కోసం వివిధ ప్రాంతాల నుండి వేకువ జాము నుండి హాజరైన 1117 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగు నీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. వైద్య శిభిరంలో డాక్టర్ ఎం రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వర రావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు ఏర్పాట్లు చేశారు.

అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అహ్మద్ స్పెషాలిటీ క్లినిక్ నందు రోటరీ ప్రెసిడెంట్ శివధర పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో రోటరీ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు ఉచిత వైద్య శిబిరం ఆదివారం ప్రారంభించారు. ఒంగోలు చైతన్య హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కర్నాటి రాహుల్‌రెడ్డి, ఒంగోలు విజన్ ఐ హాస్పిటల్ డాక్టర్ ఎన్‌వి విష్ణు ప్రియ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. పెద్ద సమస్య ఉంటే వైద్యశాలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో షేక్ ఖాజావలి, యు దేవపాలన, పువ్వాడ రామకోటేశ్వరరావు, అంజాద్ భాష, అద్దంకి లేవి ప్రసాద్, చిన్ని మురళీకృష్ణ, చప్పిడి వీరయ్య, ఈటిఎల్ శ్రీనివాసాయ, తమ్మనశ్రీనివాసరావు లక్ష్మారెడ్డి, చామర్తి వెంకట గురు శేఖర్, చిన్ని కామేశ్వరరావు, చుండూరు మురళి, వై రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిభిరం ప్రారంభిస్తున్న డాక్టర్ కర్నాటి రాహుల్‌రెడ్డి

విజేతలైన క్రీడాకారులను అభినందిస్తున్న కోచ్ సలాఉద్దీన్

జాతీయ తైక్వాండో పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు

ప్రజాశక్తి - చీరాల

విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో నిర్వహించిన 10వ జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో చీరాల యువ క్రీడాకారులు ఘన విజయం సాధించారు. దేశ నలుమూలల నుంచి 1200 మందిపైగా క్రీడాకారులు పాల్గొన్న పోటీల్లో చీరాల నుంచి పాల్గొన్న 35 మందిలో 25 పథకాలు సొంతం చేసుకున్నారు. పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, మేఘాలయ, పంజాబ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల నుంచి ప్రతిభావంతులైన తైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి, కృష్ణా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీషా హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో చీరాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు స్వర్ణ పథకాలు 9, రజత పథకాలు 7, కాంస్య పథకాలు 9 పొందారు. ఎపిటిఎ అధ్యక్షులు హర్షవర్ధన్ ప్రసాద్, కార్యదర్శి చంద్రమౌళి చేతుల మీదుగా విజేతలకు పథకాలు అందజేశారు. చీరాల తైక్వాండో క్లబ్ కోచ్ ఎస్‌డి సలావుద్దీన్, వెంకట ప్రసాద్, ఇన్‌స్ట్రక్టర్ నాని పర్యవేక్షణలో క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన కనబర్చారు.

కంటి పరీక్షలు చూస్తున్న డాక్టర్

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని పూనూరు జికె అండ్ ఎంకె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కాటూరి వైద్య ఆసుపత్రి సౌజన్యంతో పాఠశాల ఆవరణలో ఆదివారం మెగా వైద్యశిభిరం నిర్వహించారు. 1950లో స్థాపించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75ఏళ్ల పూర్తి చేసుకుని డైమండ్ జూబ్లీ వేడుకలకు సన్నద్ధమవుతున్న సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు 1980-81లో 10వ తరగతి బ్యాచ్ వైద్యశిభిరం నిర్వహించారు. కాటూరి వైద్య ఆసుపత్రికి సంబంధించి రూ.కోటి వ్యయంతో కొనుగోలు చేసిన మొబైల్ వ్యాన్‌లో రోగులకు పూర్తి బాడీ చెకప్, కంప్లీట్ బ్లడ్ ప్రెజర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ దేవర సాయిశ్రీసన, డాక్టర్ మనోజ్ఞ, డాక్టర్ సౌమ్య, డాక్టర్ విద్యాధర్, కంటి వైద్య నిపుణులు వేదవ్యాస్, డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ పూజిత, కాటూరి ఆసుపత్రి ఇంచార్జ్ రామకృష్ణ పాల్గొనట్లు నిర్వహణ కమిటీ సభ్యులు జి శివ లింగారావు, బి వెంకట్రావు, కృష్ణవేణి తెలిపారు.

స్మశాన వాటిక ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు పంచాయతీలో అంబేద్కర్ నగర్ ప్రజలకు సర్వే నెంబర్ 374లో గల 20సెంట్లు విస్తీర్ణం కలిగిన భూమిలో స్మశాన వాటిక నిర్మించినట్లు సర్పంచ్ కనపర్తి వసుమతి తెలిపారు. ఈ సందర్భంగా కనపర్తి రవికిరణ్ మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో స్థానిక నాయకులు మోపిదేవి వెంకటరమణారావు సహాయ సహకారంతో 2023లో పట్టా మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్ కనపర్తి వసుమతి సొంత నిధులతో స్మశాన వాటిక చుట్టూ ఫెన్సింగ్, షెడ్ నిర్మించి మెరక చదును చేసి గేట్లు ఏర్పాటు చేసి ఆదివారం ప్రారంభించారు. ప్రజల అవసరాలు గుర్తించి వాటి పరిష్కారానికి జగన్మోహన్‌రెడ్డి తొలి ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

స్మార్ట్‌మీటర్లను అడ్డుకోవాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

సామాన్యులకు షాక్ ఇచ్చి, అదానీకి మేలు చేకూర్చే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును ఎప్పటి కప్పుడు, ఎక్కడికక్కడ అడ్డుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. గిద్దలూరు టౌన్ యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం జి.విశ్రాంతమ్మ అధ్యక్షతన సిఐటియు గిద్దలూరు మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రమేష్ మాట్లాడుతూ ప్రజలపై విపరీతమైన భారాలు మోపే విద్యుత్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్ ఛార్జీలు, ఇందనపు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని చెప్పారు. ఆగస్టు 5న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాల్లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలంటూ యువగళం పాదయాత్రలో చెప్పిన మంత్రి నారా లోకేష్ ఇప్పుడు నోరుమెదపక పోవడం ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు, అదనపు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదానీ చేతుల్లోకి వెళుతుందన్నారు. గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్ కొనుగోలు వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య, మండల కార్యదర్శి బి.నరసింహులు, వివిధ సంఘాల నాయకులు పి.సాయిలక్ష్మి, మేరీ, డి.రంగయ్య, పాపయ్య, డి.థామస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్వసేన్

కేబుల్ నెట్‌వర్క్ (మీడియా)ను

మాఫియాగా మార్చారు..

- మై కేబుల్ భాగస్వాములకు న్యాయం చేకూర్చాలి..
- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజాశ్రేయస్సు కోసం ఏర్పడిన కేబుల్ నెట్‌వర్క్ మీడియాను ఆధిపత్యం కోసం రాజకీయ శక్తులు మాఫియాగా తయారుచేసి సామాజిక విలువలు దిగజారుస్తున్నట్లు పలువురు వక్తలు విమర్శించారు. ఆదివారం నాడు ఒంగోలు, ఎల్‌బిజి భవన్ లో కొండూరు విశ్వసేన్, మరికొందరికి చెందిన 'మై కేబుల్‌ను కబ్జా నుంచి రక్షించండి' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ధరణికోట లక్ష్మీనారాయణ, జి.వీరభద్రచారి సమన్వయకర్తలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయపార్టీలు, సామాజిక ఉద్యమ సంఘాల నేతలు పాల్గొన్నారు. రెండు దశాబ్దాల క్రితం నగరంలో కొండూరు విశ్వసేన్ మరికొందరు భాగస్వామ్యంతో ఏర్పడిన మై కేబుల్ మీడియాను ఒకరిద్దరు స్వార్ధ ప్రయోజనం కోసం రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని స్వాధీనపరచుకోవడం అప్రజాస్వామికమని పలువురు వక్తలు దునుమాడారు. ఈ ప్రక్రియ వెనుక రాజకీయ కుట్ర దాగుందని, కేబుల్ వ్యవస్థపై ఆధిపత్యం చెలాయిస్తున్న పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య, వారికి అండగా నిలుస్తున్న శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు మై కేబుల్ భాగస్వాములకు న్యాయం చేయాలని, కేబుల్ నెట్‌వర్క్‌ను వారికి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, జి వీరభద్రచారి, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు టి వెంకటస్వామి, వైసీపీ బిసిసెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్, ఇండియన్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, దళితమహాసభ జిల్లా అధ్యక్షులు నీలం నాగేంద్రం మాట్లాడారు. తొలుత కేబుల్ నిర్వాహకులు కె విశ్వసేన్ మాట్లాడుతూ అధికారిక ఒప్పందం పక్కనబెట్టి.. స్థానికంగా డాక్టర్ సీతారామయ్య, రవీంద్రబాబు, ఎమ్మెల్యే దామచర్ల సహకారంతో మై కేబుల్ ప్రసారాలను తమ చేతుల్లోకి తీసుకున్నారని ఆరోపించారు. మై కేబుల్ కు రావాల్సిన రూ.40 లక్షల కమిషన్, ప్రకటనల ఆదాయం ఇంకా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'తల్లికి వందనం' డబ్బులు వచ్చాయా.?

- పెన్షన్ డబ్బులు సరిగ్గా అందుతున్నాయా.?
- 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగిన మంత్రి గొట్టిపాటి

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-పంగులూరు

'మీ పిల్లలకు 'తల్లికి వందనం' డబ్బులు వచ్చాయా.? ఎవరికన్నా ఆగాయా.? గ్యాస్ డబ్బులు సక్రమంగా అకౌంట్లో జమవుతున్నాయా.? పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా.? మంచినీళ్లు వస్తున్నాయా.? ఇళ్ల స్థలాల సమస్య ఉందా.? డ్రైనేజీ, వీధిలైట్ల సమస్య ఉందా.?' అంటూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చందలూరు గ్రామంలోని ప్రతి ఒక్కరినీ అడిగి సమస్యలు తెలుసుకున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంత్రి గొట్టిపాటి పంగులూరు మండలంలోని చందలూరు గ్రామంలో ఇంటింటికీ తిరిగారు. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక బీసీ కాలనీలోని కొంతమంది మహిళలు మంచినీళ్లు సక్రమంగా రావటం లేదని మంత్రి రవికుమార్‌కు తెలిపారు. ఇదే కాలనీకి చెందిన యనమల అంజమ్మ గ్యాస్ డబ్బులు తమకు రావటం లేదని, గ్యాస్ తీసుకున్నప్పుడు 20 రూపాయలు మాత్రమే జమ అవుతున్నాయని తెలిపింది. వెంటనే తహశీల్దార్ సింగారావును పిలిచి.. 'గ్యాస్ డబ్బులు అకౌంట్లో పడటం లేదంట లోపం ఏమిటో విచారించి సరిచేయండి' అని మంత్రి ఆదేశించారు. పొగాకు కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్లిన చెక్కులను నాణ్యత పేరుతో కొన్ని వెనక్కు పంపిస్తున్నారని గ్రామానికి చెందిన కర్రి బ్రహ్మయ్య అనే రైతు మంత్రి రవికుమార్ దష్టికి తీసుకువెళ్లారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేస్తుందని, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రవికుమార్ చెప్పారు. తమ కాలనీలో ఇళ్ల స్థలాల సమస్య ఉందని, చాలామందికి ఇల్లు లేవని దళిత కాలనీవాసులు మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. తాగునీరు సక్రమంగా అందట్లేదని, కొంతమంది తెలియజేయగా పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి తెలియజేశారు.

చందలూరు గ్రామ అభివద్ధికి కృషి

చందలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ కళావేదిక దగ్గర జరిగిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, చందలూరు గ్రామ అభివద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాటికే గ్రామంలో 30 లక్షల రూపాయలతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టామని, హై స్కూలులో భోజనశాల నిర్మాణానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేశామని చెప్పారు. గంగవరం - చందలూరు గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. చందలూరు ఎస్సీ కాలనీలో ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని, మంచినీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మీకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు మొత్తం అమలు చేసేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 10 మంది వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలు అందించారు. చందలూరు పిఎసిఎస్ అధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీధర్‌బాబు, సభ్యులుగా వట్టెం శేషయ్య, మాగులూరు సుబ్బారావులు ప్రమాణం చేశారు. ఎన్టీఆర్ కళావేదికను ప్రారంభించి వేదికపై ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, పెంట్యాల రాధాకష్ణ, ఎంపీటీసీ వాసవి, చందలూరు గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షులు మొరకొండ సుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పార్టీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్‌బాబు పాల్గొన్నారు.

యువత సమగ్రాభివృద్ధే లక్ష్యం

- యువజన ఉత్సవాల నిర్వహణ
- వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన
- స్టెప్ సీఈవో పువ్వాడ శ్రీమన్నారాయణ

ముఖాముఖి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో యువత సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్టెప్ సిఇఒ పువ్వాడ శ్రీమన్నారాయణ తెలిపారు. జిల్లాలో యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ ముఖ్యమైన రోజులను పాటిస్తున్నామన్నారు. యువతకు వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో యువజన క్లబ్‌లను ఏర్పాటు చేసి వాటి ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. స్టెప్ ద్వారా యువతకు అందిస్తున్న కార్యక్రమాల వివరాలను ఆయన 'ప్రజాశక్తి'కి వివరించారు.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడానికి 1984లో కలెక్టర్ అధ్యక్షతన ఒంగోలులోని సొసైటీ ఫర్ ట్రైనింగ్ - ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్‌ను స్థాపించినట్లు తెలిపారు. గతంలో ప్రత్యేక ఉపాధి పథకం, ఆర్థిక సహాయ పథకం, సిఎంఈవై, రాజీవ్ యువశక్తి, నైపుణ్యాభివద్ధి శిక్షణ పథకాలు వంటి పథకాలు అమలుచేశామన్నారు.

యువజన ఉత్సవాల నిర్వహణ

యువత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ విభాగం ఆగస్టు/సెప్టెంబర్ నెలల్లో జిల్లాస్థాయిలో యువజన ఉత్సవాలను నిర్వహించడం వార్షిక లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి యువజనోత్సవాలకు విజేతలను పంపడానికి యువజన సర్వీసుల కమిషనర్ జారీ చేసిన సూచనల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్రస్థాయి యువజనోత్సవ విజేతలను ప్రతి సంవత్సరం జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించబడే జాతీయస్థాయి యువజనోత్సవాలలో పాల్గొనడానికి పంపిస్తామని తెలిపారు.

ముఖ్య రోజుల పాటింపు

యువజన సర్వీసుల కమిషనర్ కార్యక్రమాల క్యాలెండర్ ప్రకారం, యువజన సంక్షేమ శాఖ ప్రతి నెల జాతీయ, అంతర్జాతీయ ముఖ్యమైన రోజులను పాటిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాలలో యువజన సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, విద్యాసంస్థల నుండి యువ సభ్యులను పాల్గొనేలా వర్క్‌షాప్‌లు, సమావేశాలు, ర్యాలీలు వంటివి నిర్వహిస్తున్నామన్నారు.

యూత్ క్లబ్‌ల ఏర్పాటు

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో భాగస్వామ్యం చేయడం, సామాజిక కార్యక్రమంలో యువత పాల్గొనేలా యూత్ క్లబ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25 కోసం దాదాపు 110 యూత్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, గుర్తింపు ధృవీకరణ పత్రాల జారీ కోసం యువజన సేవల కమిషనర్‌కు సమర్పించామని తెలిపారు. ప్రతి నెల యూత్ క్లబ్ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.

రక్తదాన శిబిరాల నిర్వహణ

జిల్లాలోని వివిధ కళాశాలల్లో వివిధ స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. 8, 9 ,10 తరగతి విద్యార్థులకు చదవటం, రాయటం, వినటంలో నైపుణ్యాలను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న కాలంలో యువత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు.